# సన్మానమొద్దు దేముడోయ్!

కెప్టెన్ షేక్ మౌలాలీ

పోస్టుమ్యాన్ యిచ్చిన కవరు విప్పి చదివిన లోకనాథానికి షాక్ తిన్నంత పనయింది తేరుకునే-లోగా లోపలనుండి వెంకాయమ్మ రివ్వున వచ్చి "ఏందయ్యోయ్ జాబొచ్చినట్టుండాదె!యాడ్నుంచి? అనడిగింది

సమాధాన మేమని యివ్వాలో లోకనాథానికి పాలుపోలేదు 'ఇప్పుడెం చెయ్యాలా!' అని ఆలో-చిస్తున్నాడు

బర్త ఏ మాటా చెప్పకపోయేసరికి యిదేదో అశుభవార్త అయి ఉంటుందనుకొని వెంకాయమ్మ స్వరం పూరించి శోకం ప్రారంభించింది

వెంకాయమ్మ శోకం అంటే అదేదో మామూలు ఏడుపు కాదు అరడజను సైరన్‌లు కలిసి ఏకదాటిగా ఘీంకరించినట్టుంటుంది

ముల్లు విరిగిన చోటనే తేలు కుట్టినంత పనయింది లోకనాథానికి, అదిరిపడి సతీమణిని ఓదార్చటానికి ప్రయత్నించాడు

ఏడవకే, నీకో శుభవార్త!'

అదేందో తొందరగ సెప్పు

నీ కథకి ప్రయిజు వచ్చింది! తొందరపడి అనేశాడు

ఇదుగో యిటు సూడు! నీకేమన్నా మతి తప్పిందా ఏంది! నాకు ప్రయిజు రావటమేంది, నీకు కవరు రావటమేంది, అంతా తిక్క తిక్కగా ఉందే!' వెంకాయమ్మ గద్దించింది

ఇక్కడ లోకనాదం వెంకాయమ్మల విషయం కొంత చెప్పుకోవాలి

లోకనాథం తండ్రి గ్రామ రాజకీయాల్లో తల దూర్చి కోర్టుల చుట్టూరా ప్రదక్షిణలు చేసి, సంవత్సరానికి నాలుగ ఎకరాల చొప్పున పదేళ్ళలో ఆస్తి అంతా క్షవరం చేయించుకున్నాడు అంతే కాకుండా త్రాగుడు, వ్యబిచారం, పేకాటలాంటి కొన్ని అడిషనల్ క్వాలిపికేషన్స్ అతని వంశ మర్యాదను మట్టం చేశాయి చివరకు టి బి సంక్రమించి బొందె కూడ మిగలకుండ చేసింది

ఆరేళ్ల లోకనాథాన్ని తీసుకొని తల్లి అన్నయ్య పంచ చేరింది తండ్రి అతీతుడుగ లోకనాథం తయా-రయ్యాడు చక్కగా ఎం ఏ చదువు ని కాలేజి లెక్చరర్ అయ్యాడు మామయ్య ఏకైక కొమరిక వెంకాయమ్మతో వివాహమయింది

వెంకాయమ్మకు చదువు లేదు సరిగదా పాతికేళ్ళు వచ్చినా మనసు మాత్రం పదేళ్ల పాప కంటే పెరగ-లేదు

దీన్ని చేసుకొని ఎక్కడ తంటాలు పడతావురా! నువ్వు ఏధైనా సంబందం చేసుకో! అమ్మాయికి వేరే ఎక్కడన్నా చూద్దాం! అన్నాడు మామయ్య

కాని లోకనాథం కావాలనే వెంకాయమ్మను పెళ్ళి చేసుకున్నాడు ధీనికి కారణం అమ్మ బలవంతం కాదు ఆస్తి కోసరం అంత కంటే కాదు పోనీ ప్రేమిం-చాడా అంటే, అసలే కాదు

మామయ్య తనను చదివించకపోతే తన పరిస్థితి ఎలా ఉండేదని తర్కించుకున్నాడు ఏ ఆధారం లేని తను ఏ శరీర కష్టం మీదో బ్రతకవలసి వచ్చేది అప్పుడు వెంకాయమ్మ సంబంధం తనకు దక్కేదా! పోనీ వేరే సంబందం చూసి వెంకాయమ్మకు పెళ్ళి చేస్తే భర్త నిజంగ సుఖపెట్టగలడా? అంత ఔదార్యం, సహనం బయటవాడికి ఉంటాయని నమ్మకం ఏమిటి? అందుకే మామయ్యకు అన్ని వివరాలు చెప్పి వెంకాయమ్మ మెడలో తాళి కట్టాడు

కుమారుని ప్రయోజకత్వానికి తల్లి పొంగి-పోయింది లోకనాథం సంస్కారానికి గ్రామస్తు-లంతా సంతోషించారు పెళ్ళయి వారం రోజులు తిరక్కుండానే ఉద్యోగం వచ్చిందతనికి

అద్దె యిళ్ళలో నానా యిబ్బందులు పడాల్సి వస్తుందని ఒక లక్ష రూపాయలు పెట్టి స్థలం కొని



మరో రెండు లక్షలు వెచ్చించి యిల్లు కట్టించాడు మామయ్య. మొత్తం మీద లోకనాథం జీవితం ఎలాంటి ఒడుదుడుకులులేకుండా సాగిపోతుంది.

ఒక రోజు ఓ పత్రికలో "కొత్త రచయిత్రులకు సదవకాశము..." అంటూ ఒక ప్రకటన లోకనాథం దృష్టినాకర్షించింది. ఒక మహిళామండలి నిర్వహించే 'కథలపోటీ' అది. స్త్రీలే రచనలు చేయాలి. ఇంత వరకు వారి పేరు మీద ఏ రచన ప్రచురించబడి ఉండకూడదు. మొత్తము ఐదు బహుమతులుంటాయి.

ప్రకటన విషయమై లోకనాథం చాలసేపు ఆలోచించాడు. తను కూడ అడపాతడపా రాస్తుంటాడు. కొందరు పురుషపుంగవులు తమ భార్యల పేర రచనలు చేస్తుంటారని సాటి లెక్చరర్లు అనుకుంటుండగా చాలసార్లు విన్నాడు.

ఈనాటి స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తంగ తీసుకొని వాటికి కారణాలు వెతికాడు. పురుషులు ప్రత్యక్ష కారణమైతే స్త్రీలు పరోక్ష కారణంగ ఒక చక్కని కథను మలిచి వెంకాయమ్మ పేరు మీద పంపాడు.

దాదాపు మూడు నెలలు గడిచాయి. దాని సంగతే మరిచాడు. కాని బహుమతి సంకేతం అందాక కలవరం మొదలైంది. రచయిత్రి వివరాలు పంపమన్నారు. పంపితే ఏ గొడవ వస్తుందోనని కంగారు పడుతున్నారు.

మరో రెండు రోజుల తర్వాత పోస్టులో పత్రిక అందింది. తను వ్రాసిన కథ, వెంకాయమ్మను గూర్చి కల్పిత సంక్షిప్త పరిచయం ప్రచురించబడినాయి. లోకనాథానికి చెమటలు పట్టాయి. 'ఎవరైనా నిలదీసి అడిగితే సమాధానమేమిటి?' అనే ప్రశ్న వేధించసాగింది.

## 'మృత్యునీడ'

నీకనుదోయి నీడలో
నిశ్చింతగా
సేద తీరుతున్న
మా బ్రతుకులు-
హఠాత్తుగా
మృత్యువు వడిలోకి
విసిరివేయబడ్డాయ్-
మేమేం చెయ్యాలి తల్లీ?
మేమేం కావాలి తల్లీ?

-కొలపల్లి ఈశ్వరరావు

## సమ్మానమెద్దు దేముడోయ్!

నాలుగు రోజులు గడిచాయి. లోకనాథం యింటికి రోజుకో పాతిక ఉత్తరాలు రాసాగాయి. ఇతివృత్తం, సామాజిక స్థితిగతులు సహజంగ ఉన్నాయన్నారు కొందరు. భాష మధురమైతే, శైలి అద్భుతమన్నారు మరి కొందరు. చరిత్ర చిత్రణ తీరు కొత్త పంథాలో నడిచిందని కొందరు వ్రాశారు. ఇలాంటి కథలు నేటి సమాజంలో కొల్లలుగా రావాలని ప్రశంసిస్తూ ఎందరెందరో ఉత్తరాలు వ్రాశారు.

మరో పది రోజులు దొర్లాయి. ఓ ఉదయం ఎనిమిది గంటల సమయాన కాలింగ్‌బెల్ మోగింది. లోకనాథం తలుపు తెరిచి నిర్ఘాంతపోయాడు. దాదాపు డజనుకు పైగా మహిళలు వ్యానిటీ బ్యాగులు వగయిరాలతో చిరు నవ్వులొలికిస్తూ "రచయిత్రిగారున్నారండి?" అనడిగారు.

"ధ్యానం చేసుకుంటుంది... దయచేసి మెల్లగా మాట్లాడండి?" అన్నాడు.

"అందుకే అంత గొప్ప కథ రాయ కలిగారు!" అందో మహిళ.

"ఒరిజినాలిటీ కథలు రాయాలంటే వెంకాయమ్మగారిలాంటి వారికి సాధ్యం!" ప్రశంసించింది మరో వనిత.

"ఇంతకు ధ్యానం ఎంత సేపుంటుంది?" అడిగిందొకామె.

"చెప్పలేమండీ! కనీసం గంట పడుతుంది. ఒకోసారి మధ్యాహ్నం వరకు లేవదు. వచ్చిన పనేమిటో నాతో చెప్పండి నేనామెకు చెప్తాను... వేరుగా భావించకండి!" ప్రార్థనాపూర్వకంగా సమాధానమిచ్చాడు.

లోకనాథం పడే కంగారును అర్థం చేసుకున్నామనుకొనిన మహిళలు రెండు నిముషాల్లో విషయం తెమిల్చి వెళ్లారు. కాంపౌండు గేటు వేసి వెను తిరిగి 'అమ్మయ్య!' అనుకున్నాడు లోకనాథం.

"ఏంది సంగతి! ఆడోళ్లంతా వచ్చారు!" అడిగింది, అప్పుడే తలస్నానం ముగించి వచ్చిన వెంకాయమ్మ.

"ఏం లేదు వెంకాయ్! నీకు సన్మానం చేస్తారట. ఎంత చెప్పినా వినలేదు!" అన్నాడు.

"సన్మానమంటే?"

స్టేజి, పూలదండలు, శాలువాలు, పట్టుచీరలు, సన్మాన పత్రాలు,....వగయిరా గురించి చెప్పాడు.

అది విన్న వెంకాయమ్మ ముఖం చేటంత అయింది. లోకనాథం గుండెల్లో రాకెట్లు పరుగెత్తాయి.

"ఇంతకు ఎందుకు ఒద్దన్నావు?" భర్తనడిగింది.

అదిరి పడ్డాడు లోకనాథం.

"అదికాదే! కథ నువ్వు రాశావనుకొని నిన్ను గౌరవించాలను కుంటున్నారు... నీ పేర కథ పంపటమే మొదటి తప్పు...పదిమందిలో రహస్యం బయటపడితే అసహ్యంగా ఉంటుంది."

"నువ్వూరకుండు.... కత రాసింది నేనేనని సెప్తా!" చెమటలు పట్టాయి లోకనాథానికి.

"సన్మానికి నేను కూడ ఒప్పుకున్నాను లే! వాళ్లంతా వచ్చినప్పుడు అదృష్టవశాత్తు నువ్వు స్నానాల గదిలో ఉండిపోయావు.ఇక జరగబోయే కార్యక్రమమంతా నే చూసుకుంటాను.... అక్కడ నిన్ను అనేకమంది చుట్టు ముట్టి...."

"నా సుట్టు మూగితే ఊరకుంటానేంది? ఒక్క తోపు తోసెయ్యనూ!" మధ్యలో అడ్డొచ్చింది.

"అబ్బ! నే చెప్పినట్లు వినవే! లేకపోతే నగుబాట్ల పాలవుతాము. పదిమందిలో పరువు పోకుండ చూసుకోవాలి!"


"మరేం సెయ్యమంటావో సెప్పు!"

"సమాజం దృష్టిలో నీవో గొప్ప రచయిత్రివి. చాలమంది వివిధ ప్రశ్నలు అనేక విధాల ప్రశంసిస్తారు!"

"అప్పుడు నేనేం సెయ్యాల?"

ఇటీవల హైదరాబాద్, చిక్కడపల్లిలో "చైతన్య ఆర్ట్ థియేటర్స్," సాహితీ మరియు సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవ సందర్భంగా మిమిక్రీ కళాకారుడు శ్రీ సిల్వర్‌స్టార్‌ను అభినందిస్తున్న కళాభారతి శ్రీమతి జమున, డా. శ్రీమాల కొండారెడ్డి, శ్రీ పి. లక్ష్మణరావులని చిత్రంలో చూడవచ్చు.






"అదేగా చెపుతుంది! నువ్వు మాటాడకు. నీ తరపున నేను సమాధాన మిస్తుంటాను. నీకు ఏదైనా కావాలనుకున్నా, ఏదైనా అనుమానం వచ్చినా, నావైపు చూడు. మిగిలిన తతంగం నేను చూసుకుంటాను.... మరో విషయం గుర్తుంచుకో! అక్కడ నెను చెబితే బావుండదు!"

ఏందది?"

'నీ మెడలో చాలమంది దండలు వేస్తారు వాన్నింటిని అలాగే ఉంచుకోకు. తీసి ఎదురుగా మేజామీద ఉంచు. నేను సర్దేస్తాను... ఇంకో విషయం!"

అబ్బ! ఏందయ్యా ఒకటే సొద పెడుతున్నావు!"

విసుక్కోకుండ వినవే! నాకంగారు నీకు అర్థంకాదు మేజామీద కూల్‌డ్రింక్ సీసాలు పెడతారు. అది తాగకు

ఎందుకు?"

సీసా ఎత్తితే నీకు ఒక్క గుక్కకు సరిపోదు! అంతా నవ్వుతారు! బావుండదు....నీకు కావాలంటే ఇంటికి వచ్చాక నాలుగు తాగుదవు కాని!"

ఈ విధంగ వోమగామిని పైకి పంపేటప్పుడు సాంకేతిక నిపుణులు తీసుకున్నంత జాగ్రత్త వహించాడు లోకనాథం భార్యామణి సన్మాన విషయమై!

సన్మానంరోజు రానే వచ్చింది. లోకనాథం అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు. కాని భయంగానే ఉంది.

ఐదు గంటలకు కారు వస్తుంది. తయారవు" అన్నాడు

ముస్తాబయి వరండాలోకి వచ్చింది వెంకాయమ్మ. పాపిట బిళ్ల, నాగరము, చామంతి బిళ్ల, రవ్వల నక్లెసు, గజ్జెల పట్టెడ, వంకీలు, వడ్డాణం, జడకుచ్చులు, కడియాలు, వంకుల గొలుసు ఇంకా మొత్తం ఐదు కిలోలకు తక్కువ కాకంద పెట్టుకుంది.

భార్యకేసి చూసిన లోకనాథానికి అంత హడావిడిలో కూడ నువ్వు వచ్చింది. అవన్నీ అక్కర్లేదని చెబ్దామనుకున్న లోపలే కారు వచ్చేసింది. పల్లెటూళ్లో ఏ వేడుక వచ్చినా అవన్నీ పెట్టుకునే అలవాటు. ముందుగా చెప్పక పోవటం తనదే పొరపాటనుకున్నాడు.

ఇద్దరూ కారులో కూర్చున్నారు.

ఆడిటోరియం జనంతో కిటకిటలాడుతుంది. ఇంతమంది వస్తారనుకుంటే ఓపెన్ ఎయిర్‌లో సభ ఏర్పాటు చేసే వారనుకున్నారు కార్యకర్తలు.

ఒక పల్లెటూరునుండి అధిక విద్యార్హతలు లేకుండా వచ్చిన రచయిత్రి వెంకాయమ్మ ప్రతిభను ప్రశంసించనివారు లేరు. పైపెచ్చు కలంపేరు లేకుండ పాతకాలపు పేరును అలాగే పెట్టుకొని రచనలు చేయటం రచయిత్రి హుందాతనం తెల్పుతుందన్నారు. రచయిత్రి భర్తగా లోకనాథానికి కూడ స్టేజిమీద ఓ కుర్చీ లభించింది.

వెంకాయమ్మ మెడలో పాతికకు మించి దండలు పడినయి. కొంచెం బెరుకుగా ఉన్నప్పటికి ఉల్లాసంగనే ఉంది. భర్త మెల్ల మెల్లగ దండలన్నీ సర్దిప్రక్కన పెడుతున్నాడు. పొటోలు తీస్తున్నప్పుడు ఫ్లాష్ మెరవటం కొంచెం యిబ్బందిని పించింది. రచయిత్రికి. మెల్లగా ధైర్యం చెప్పాడు భర్త.

ప్రశంసాపత్రం చదువుతున్నారు. లోకనాథం భార్య ప్రక్కనే కూర్చుని ఆమె వైపే చూస్తున్నాడు.

ఉన్నట్టుండి ఎడమచేయి చిటికెనవేలు చూపింది వెంకాయమ్మ. మెల్లగా లేచి బాత్‌రూం వైపుదారి చూపాడు.

సభలో అలజడి మొదలైంది. పరకాయించి చూశాడు. దాదాపు రెండువందల మంది ఆటోగ్రాఫ్‌ల కోసరం నెట్టుకుంటున్నారు.

**గమనిక**

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

లోకనాథం మైకు అందుకున్నాడు."సభకు నమస్కారం! రచయితల మనస్సు చాల సున్నితంగ ఉంటుంది. వారు సదా భావనా లోకాల్లో విహరిస్తుంటారు. ఈ సభకు చాల బలవంతం మీద ఒప్పుకోవలసి వచ్చింది. మీలో నలుగురు ఆటోగ్రాఫ్‌లు సేకరించి తెస్తే మా ఆవిడ అంటే రచయిత్రిగారు తప్పక అన్నింటిమీద సంతకాలు చేస్తారు." అన్నాడు.

కరతాళ ధ్వనులు పైన సీలింగు నంటాయి. 'అమ్మయ్య! ప్రస్తుతం గండం గడిచిందనుకున్నాడు.

లోకనాథం భార్య కిస్తున్న సహకారాన్ని సభలో అందరూ తెగమెచ్చుకున్నారు. మహిళలకైతే సున్నితంగ అసూయ కూడ కలిగింది. తమ భర్తలు యింతటి సంస్కారవంతులైతే తామంతా యీపాటికి విశ్వవిఖ్యాత రచయిత్రులయి ఉండేవాళ్ల మనుకున్నారు కొందరు మహిళలు.

సన్మానం చివరి ఘట్టం వచ్చింది. రచయిత్రిని మాట్లాడమన్నారు.

లోకనాథం లేచి "ఈరోజు రచయిత్రిగారి ఆరోగ్యం ఏమంత బాగులేదు. సభ ముందుగ నిర్ణయించబడినది కనుక రావలసి వచ్చింది." అన్నాడు.

సభ్యులు వినలేదు. రెండు ముక్కలు మాట్లాడమన్నారు. వెంకాయమ్మ భర్త వైపు చూసింది. లోకనాథం తలదించుకున్నాడు.

సభలో రభస మొదలయింది "వెంకాయమ్మ మాట్లాడాలి! రచయిత్రి మాట్లాడాలి!" నినాదాలు ఆడిటోరియంలో ప్రతిధ్వనించాయి.

వెంకాయమ్మకు చెమటలు పట్టాయి. లేచి మెల్లగా మైకు దగ్గరకు వచ్చింది. గుండె దడ మొదలయింది. కాళ్ళు వణుకుతన్నయి. కళ్లు బైర్లు కమ్మాయి. గట్టిగా మైకు స్టాండును పట్టుకుంది. అంతే మైకుతో సహా నేలమీద ఢామ్మని పడిపోయింది.

రెండు గంటలు గడిచాయి. ఆసుపత్రిలో బెడ్ మీద వెంకాయమ్మ "నాకు సమ్మాన మొద్దు దేముడోయ్!" అంటూ కలవరిస్తుంది.

లోకనాథంలో పశ్చాత్తాపం నిండుకుంది. □